# ఆదిలాబాద్ వార్త

అదిలాబాద్, మంచిర్యాల, అసిఫాబాద్, నిర్మల్,

సోమవారం 15, మే 2023 8 పేజీలు


## పాలిటెక్నిక్ పరీక్షకు నిమిషం ఆలస్యమైనా నో ఎంట్రీ

**విద్యార్థులు సకాలంలో హాజరు కావాలి**



పాలిటెక్నిక్ సెట్ డిస్ట్రిక్ కోర్డినేటర్ ఎం.గోపాల్

ఆసిఫాబాద్ రూరల్ , ప్రభాతవార్త

ఈనెల 17వ తేదీన జరగనున్న పాలిసెట్ కామన్ ఎంట్రాన్స్ టెస్ట్ పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు నిమిషం ఆలస్యంగా వచ్చినా అనుమతించబోమని డిస్ట్రిక్ కో ఆర్డినేటర్ ఎం. గోపాల్ ఆదివారం స్పష్టం చేశారు.

## డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో ...

# ముందుకు సాగుదాం

2 లో..



- సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప
- సీతానగర్ గ్రామంలోఅంబేద్కర్ విగ్రహావిష్కరణ

కాగజ్‌నగర్ రూరల్ , ప్రభాతవార్త :

భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో ముందుకు సాగుదామని సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప పిలుపునిచ్చారు. ఆదివారం కాగజ్‌నగర్ మండలంలోని సీతానగర్ గ్రామంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావుతో కలిసి అంబేద్కర్ విగ్రహావిష్కరణ చేశారు. అనంతరం అంబేద్కర్ విగ్ర హానికి పూలమాల వేసి ఘన నివాళు లర్పించారు.

2 లో..

## అటవీ పోడు భూముల హక్కు పత్రాల....

# జాడ ఏది




**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో 60వేల దరఖాస్తుల సమర్పణ**

**ఆదివాసుల పోడు భూముల సమస్య తీరేనా..!**

**ఫారెస్ట్ అధికారుల ఆదివాసుల మధ్య మళ్లీ రగిలిపోనున్న పోడు వార్**

ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:

ఆదివాసులు సాగు చేస్తున్న అటవీ పోడు భూములకు హక్కు పత్రాలు కల్పిస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఇప్పటి వరకు హక్కు పత్రాల పంపిణీ చేసిన జాడ కనిపించడం లేదు. గత అసెంబ్లీ సమావేశంలో రాష్ట్ర ముఖ్య మంత్రి కేసీఆర్ ఆది వాసుల సాగు చేస్తున్న పో డు భూములకు పట్టాలు కల్పించి వాటికి రైతుబంధు రైతు బీమా కరెంట్ లాంటి వసతులు కల్పిస్తామని అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి ప్రస్తావించారు.



## అభివృద్ధికి నోచుకోని

# లచ్చంపూర్ గ్రామం



రోడ్డు సౌకర్యం లేక తీవ్ర అవస్థలు పట్టించు కోవాలని కోరుతున్న గ్రామస్తులు

వివరాలు 8 లో..

ఆదిలాబాద్, ప్రభాతవార్త:

దశాబ్దాలు గడుస్తున్నాపాలకులు,ప్రభుత్వాలు మారిన మా గ్రామం మాత్రం ఎటువంటి అభివృద్ధికి నోచుకోలేదని లచ్చంపూర్ గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.తలమడుగు మండలానికి చెందిన లచ్చంపూర్ గ్రామం వెలసిన నుంచి ఇప్పటి వరకు రోడ్డు సౌకర్యం లేక గ్రామస్తులు అవస్థలు పడుతూనే ఉన్నారు.

**వర్షాకాలం బయటకు వెళ్లాలంటేనే భయం...**

- మిట్టిపెల్లి మల్లయ్య, గ్రామస్తుడు

దశాబ్దాలు గడుస్తున్నా మాకు రోడ్డు మాత్రం కావడం లేదు. ఎన్ని రోజులకు అవుతుందో అని వేచి చూడడమే తప్ప మేము ఆ రోడ్డును చూస్తామో లేదో అని ఉంది. సార్లు, నాయకులు వస్తారు పోతారు.. కానీ మాకు రోడ్డు మాత్రం వేయడం లేదు. వర్షాకాలం గ్రామం నుంచి బయటకు వెళ్లాలంటేనే భయంతో వెళ్తారు



## నకిలీ విత్తనాల నియంత్రణపై

# చర్యలేవీ?

2లో...



**గ్రామాల్లోకి చేరుతున్న నకిలీ పత్తి విత్తనాలు**

ఆదిలాబాద్, ప్రభాతవార్త:

వానాకాలం సీజన్ సమీపిస్తుండడంతో మళ్లీ ఈసారి కూడా నకిలీ పత్తి విత్తనాల జోరు కనిపిస్తుంది. దళారులు ముందు చూపుతో రహస్యంగా నకిలీ పత్తి విత్తనాలను రైతులకు అంట గట్టేందుకు ప్రణాళిక చేస్తున్నారు. జిల్లాలో సాగయ్యే పత్తి పంట సాగులో 30 నుండి 40 శాతం బిటి-3(చోర్ బీటీ) విత్తనాలే కావడం గమనార్హం. ప్రతి ఏటా జిల్లాలో సీజన్‌కు ముందు నకిలీ పత్తి విత్తనాలను పట్టుకోవడం, కేసులు నమోదు చేయడం పరిపాటిగానే మారుతుంది.

# జాతి అమరుల త్యాగాలే ముదిరాజ్ నేతల ఐక్యతకు నాంది



నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :

ముదిరాజుల అమరుల త్యాగాలే ముదిరాజ్ నేతల ఐక్యతకు నాందిగా అవుతుందని ముదిరాజ్ జాతి నేతలు, శాసన మండలి డిప్యూటీ చైర్మెన్ బండి ప్రకాష్ ముదిరాజ్, ఎమ్మెల్యే ఈటెల రాజేంధర్ ముదిరాజ్, కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌లు అన్నారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో ఆదివారం రోజు జరిగిన పేదలపెన్నిది, నిజాం నవాబును నిలదీసిన అమరుడైన వీరుడు పండుగ సాయన్న ముదిరాజ్ విగ్రహావిష్కరణ కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. రేల్వే స్టేషన్, కన్యక పరమేశ్వరి ఆలయం నుంచి ఎంపిడివో కార్యాలయం వరకు భారీ ర్యాలీతో శోభయాత్ర నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ప్రాంతాల నఉంచి వచ్చిన ముదిరాజ్ బంధువులతో షాద్ నగర్ సందడిగా కనిపించింది. అనంతరం బండప్రకాష్ ముదిరాజ్ మాట్లాడుతూ పండుగ సాయన్న విగ్రహాన్ని ఆవిష్కరించడం చాలా గొప్ప విషయమన్నారు. విగ్రహావిష్కరణకు కృషిచేసిన వారికి కృతజ్ఞతలు తెలపుతున్నామన్నారు. ముదిరాజుల చరిత్ర మరుగున పడిందని, మొగులయ్య, రాబిన్ సన్ హుడే పేరుగాంచిన పండుగ సాయన్న, మీరా సాహెబ్ కేవల కిషన్ ముదిరాజ్ వ్యక్తికి గుడికట్టి నేటికి జాతర నిర్వహిస్తున్న చరిత్ర మనదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో జాతిబిడ్డల వందేళ్ల చరిత్రపై త్వరలోనే ప్రత్యేకంగా పుస్తకం రాసి జాతి ప్రజలకు అందజేయాలని తమ లక్ష్యమన్నారు. ముదిరాజుల ఆత్మీయ భవనాలు తప్పక నిర్మిద్దామన్నారం. సకుటుంబ సర్వేలో తెలంగాణ వచ్చాకే మన జాతి ఎంతోతేల్చిందని, తెలంగాణ రఆవడంతోనే ఇది సాధ్యమైందన్నారు. భిన్న రకాలుగా వివిధ వృత్తుల్లో వివిధ రకాలుగా మనం జాతి బతుకుతున్నారన్నారు. అలాగే హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేంధర్ ముదిరాజ్ మాట్లాడుతూ జాతి ప్రయోజనం, ఐక్యత కోసం అందరూ కలిసివస్తామన్నారు. జాతి కోసం నిరంతర హక్కుల కోసం కృషిచేసిన నాయకులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. మహానీయుల పోరాట పటిమతత్వం గుర్తుచేస్తూ విగ్రహాల ఏర్పాటు చేయాలన్నారు. కొరివి కృష్ణస్వామి ముదిరాజ్, పండుగ సాయన్న శ్వ్యాస, నిరంకుశత్వం కోసం పోరాడిన బహుజన నేత అన్నారు. చరిత్ర మనే రాసుకోవాలని, లౌక్యం ఆలోచన ఉండాలని, గొర్రెలు, మేకల వలే కాకుండా మనం ఏట్ల పార్టీలను వాడుకోవాలో ఆలోచించాలన్నారు. కొట్లాడితేనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో అందేబాబన్న ముదిరాజ్, చొప్పరి శంకర్ ముదిరాజ్, పిట్ల కృష్ణస్వామి, గండపల్లి శ్రీనివాస్, పుష్పలత, లాలపేట లల్లు, బైరీ శంకర్, యాసాడ నర్సింగ్, మహేష్, బల్ల సత్తయ్య, గణేష్, విఠల్, ఆంజనేయులు, యాదగిరి, ఎంపిపిలు, జడ్పిటిసిలు, సర్పంచ్‌లు, వివిధ జిల్లాల ముదిరాజ్‌లు పాల్గొన్నారు.

# నేటి బాలలే రేపటి పౌరులు

ఖానాపూర్, ప్రభాతవార్త :

జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం జరుగుతున్న వేసవి క్రీడా శిక్షణ శిభిరంను ఆదివారం రోజు టీజీవో జిల్లా అధ్యక్షులు శ్యాంనాయక్ సందర్శించారు. ఈ శిక్షణ శిభిరంలో మార్షల్ ఆర్ట్స్ వాలీబాల్ ఇంగ్లీష్ గ్రామకర్ క్లాసెస్ వీక్షించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని, మంచి సమాజ నిర్మాణంలో విద్యార్థుల పాత్ర ఎంతైనా ఉందని రేపటి ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో బంగారు తెలంగాణ నిర్మాణంలో పాలుపంచుకోవాలని సూచించారు. నిత్యజీవితంలో రోజు వ్యాయామం కొరకు ఒక గంట కేటాయించాలని సూచించారు. క్రీడాకారులకు పండ్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ అంకం రాజేంధర్, కమీషనర్ రత్నాకర్, నాయకులు రాజ గంగన్న, ప్రదీప్, సమ్మర్ క్యాంపు ఇంచార్జిలు,జి. క్రాంతి, పిడి షేక్ ఇమ్రాన్, పిఈటి మండల క్యాంప్ ఇంచార్జి ఎ.రవీంధర్‌గౌడ్, మార్షల్ ఆర్ట్స్ ట్రైనర్ ఆరిఫ్, వాలీబాల్ ట్రైనర్ అజీమ్ తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే

ఖానాపూర్, ప్రభాతవార్త :

కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించిన సందర్భంగా దస్తురాబాద్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, నాయకులు స్వీట్లు పంచుకుని సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏఐసిసి రీసెర్చ్ డిపార్ట్‌మెంట్ రాష్ట్ర కో ఆర్డినేటర్ వినోద్ నాయక్ మాట్లాడుతూ ప్రజలు నిరంకుశ పాలనకు చరమగీతం పాడి నిజం వైపు నిలబడాలని అన్నారు. రాబోయే రోజుల్లో కర్ణాటక విజయంని స్ఫూర్తిగా తీసుకుని తెలంగాణతో పాటు మరిన్ని రాష్ట్రాల్లో విజయం సాధిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు దుర్గం మల్లేష్, సీనియర్ నాయకులు ముత్తె రమేష్, బాలసాని మధుగౌడ్, బన్నీ, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.



## అడెల్లి పోచమ్మకు భక్తుల శతకోటి మొక్కులు

సారంగాపూర్, ప్రభాతవార్త :

నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలంలో ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రంగా పిలువబడే అడెల్లి పోచమ్మ ఆలయంలో భక్తులు ఆదివారం రోజు శతకోటి మొక్కులు తీర్చుకున్నారు. ఉదయం నుంచి భక్తులు అడెల్లి పోచమ్మ ఆలయానికి తరలివచ్చారు. కోనేరు నీటితో స్నానమాచరించి అమ్మవారికి నైవేద్యం వండి అమ్మవారికి సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. పిల్లాపాపలతో కలిసి కుటుంబ సమేతంగా అడెల్లి పోచమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ పరిసరాలు ఎటుచూసిన భక్తులతో కిటకిటలాడాయి. ఈ సందర్భంగా ముధోల్ తహసిల్దార్ తుకారాం కుటుంబ సమేతంగా అడెల్లి పోచమ్మను దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. వారిని ఆలయ చైర్మెన్ అయిటి చందు, ధర్మకర్తలు పురుషోత్తంరావు, దేవాయి, సీనియర్ అసిస్టెంట్ రమణరావులు శాలువతో సత్కరించి అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.



# ఆదిలాబాద్ వార్త

మంచిర్యాల, కుమురంభీం ఆసిఫాబాద్, నిర్మల్

## లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కుల అందజేత

లోకేశ్వరం, ప్రభాతవార్త :



లోకేశ్వరం మండలంలోని పుస్పూర్ గ్రామంలో పలువురు లబ్ధిదారులకు సిఎం సహాయనిధి చెక్కులను బీఆర్ఎస్ నాయకులు పంపిణీ చేశారు. అనారోగ్యంతో బాధపడుతూ ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకున్న దండ్యరం భోజన్నకు 24 వేల రూపాయలు, జి.గీతాంజలికి 17 వేలు, జి.లావణ్యకు రూ.8 వేలు సీఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల కన్వీనర్ బండి ప్రశాంత్, గ్రామ కమిటి అధ్యక్షులు సాయరెడ్డి, గ్రామ యూత్ ప్రసిడెంట్ రంజిత్‌రెడ్డి, ఉప సర్పంచ్ లాలు, నాయకులు మోహన్‌రెడ్డి, చిన్న మోహన్‌రెడ్డి, రమేష్, సుధాకర్, లక్ష్మణ్ పటేల్, సాయిలు, శివన్న, జీవన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆలయాల అభివృద్ధి కేసీఆర్‌తోనే సాధ్యం



ఖానాపూర్, ప్రభాతవార్త :

ఖానాపూర్ నియోజకవర్గంలోనఇ కడెం మండలం పాండ్వాపూర్ గ్రామంలో ఆదివారం పంచముఖి ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్టాపనోత్సవంలో బీఆర్ఎస్ యువ నాయకులు నియోజకవర్గ స్థానిక ముద్దుబిడ్డ లోకల్ బాధావత్ పూర్ణచందర్ నాయక్ ఆలయ కమిటి ఆహ్వానం మేరకు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అభివృద్ధికి తనవంతుగా 5116 రూపాయల సహకారం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వంలో దేవాలయాలు అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు. ఖానాపూర్ నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని శ్రీ పంచముఖి ఆంజనేయ స్వామికి కోరుకున్నామన్నారు. దైవచింతనలో మానసిక ప్రశాంతత ఏర్పడుతుందని అన్నారు. ప్రతీ ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలని తెలిపారు. ఆలయ కమిటి సభ్యులు శాలువతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఖానాపూర్ నియోజకవర్గ నాయకులు, కడెం మండల నాయకులు పాండ్వాపూర్ గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, ఎంపిటిసిలు, వార్డు మెంబర్లు, ఆలయ కమిటి సభ్యులు, మండల స్థానిక నాయకులు, గ్రామ నాయకులు నవతరం యువ నాయకులు, కడెం పూర్ణ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి చదరంగం పోటీలను విజయవంతం చేయండి

రెబ్బెన , ప్రభాతవార్త :

కుమ్రం భీం జిఆల్ల స్థాయి ఓపెన్ ఛాంపియన్-2023 చదరంగం పోటీలు ఈనెల 21 ఆదివారం రోజున రెబ్బెన మండలంలోని గోలేటిలో సింగరేణి పాఠశాల ఆవరణలో జరుగతాయని, జిల్లాలోని అన్ని మండలాల్లో నుండి చెస్ క్రీడాకారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని చెస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కోట సుధాకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.సంపత్ కుమార్ తెలిపారు. ఆదివారం గోలేటిలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ చెస్ క్రీడాకారులకు సంబంధించిన




ఆధార్‌కార్డ్, 2 పాస్ ఫోటోలు, వెంట తీసుకొని రావాలని అన్నారు. రాష్ట్ర స్థాయి పోటీలకి సెలక్షన్ చేయడం జరుగుతుందని అన్నారు. రాష్ట్ర స్థాయి ఛాంపియన్ -2023 చదరంగం పోటీలు జూన్ 9,10 మరియు 11 కొమురం భీం జిల్లాలోని గోలేటిలో జరుగుతాయని అన్నారు. అనంతరం నేషనల్ సెలక్షన్ ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మల్రాజు శ్రీనివాస్‌రావు, జిల్లా ఉపాధ్యాక్షులు భోగె ఉపేందర్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరి పోటు శ్రీధర్‌రెడ్డి, కోశాదికారి కుమ్మరి మల్లేష్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

ఆసిఫాబాద్ రూరల్ , ప్రభాతవార్త :



సరస్వతి శిశు మందిర్‌లో చదువుతున్న పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఆదివారం పట్టణంలోని స్థానిక సరస్వతి శిశు మందిర్ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జడ్పిటిసిల ఫోరం జిల్లా అధ్యక్షుడు అరిగెల నాగేశ్వర్‌రావు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. పూర్వ విద్యార్థులు ఒకేచోట కలుసుకోవడం సంతోషంగా ఉందన్నారు. విద్యార్థులు పాఠశాలలో చదువుకున్న విషయాలను నెమరు వేసుకున్నారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు కోటేశ్వర్‌రావు, సమితి కార్యదర్శి గోవిందరావు, వేణుగోపాల్‌రావు, స్కూల్ అధ్యక్షులు చిలువేరు వెంకన్న, వైస్ ఎంపీపీ సుంకరి పెంటయ్య, రిపోర్టర్ సతీష్, బీఆర్ఎస్ నాయకులు బొమ్మన రామగౌడ్, శ్రీశైలం, పూర్వ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లోకి మహారాష్ట్ర నాయకుల చేరిక

ఆసిఫాబాద్ రూరల్ , ప్రభాతవార్త :



మహారాష్ట్రకు చెందిన నాయకులు బీఆర్ఎస్ లోకి అధిక సంఖ్యలో చేరారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని స్థానిక జడ్పీచైర్మన్ కోవలక్ష్మి నివాసంలో మహారాష్ట్ర రాజూరా నియోజక వర్గానికి చెందిన సోండా గ్రామంలోని వివిధ పార్టీలకు చెందిన నాయకులు చేశారు. ఈ సందర్భంగా నాయకులకు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్మన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలోకి చేరాని తెలిపారు. రానున్న రోజుల్లో మహారాష్ట్రలో బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషిచేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి జడ్పిటిసిల ఫోరం జిల్లా అధ్యక్షుడు అరిగెల నాగేశ్వర్‌రావు, సొండా గ్రామానికి చెందిన సతీష్ తెలివర్, దేవరవ్ బోలువర్, చేతన్ జవాడే, అనిల్ గెడం, గణపతి విత్తల్, రాకేష్, పోషన్నలు బీఆర్ఎస్ నాయకులు సుంకరి పెంటన్న, మల్లేష్, రామగౌడ్, శ్రీశైలం, తదితరులు ఉన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

హాజీపూర్, ప్రభాతవార్త

పుస్కూరి రామ్మోహన్ రావు నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఆదివారం హాజీపూర్ మండలంలోని కర్ణమామిడి గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబమైన చిట్యాల పోశం-రాజేశ్వరి కూతురి వివాహానికి పుస్కూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఫిలిం కార్పొరేష్ మాజీ చైర్మన్ చైర్మన్ పుస్కూరి రామ్మోహన్ రావు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో హాజీపూర్ మండల నాయకులు శ్రీనివాసరావు, దొమ్మటి సత్తన్న, బొడ్డు శంకర్, తెలంగాణ జాగృతి మంచిర్యాల జిల్లా అధ్యక్షులు లింగంపల్లి ప్రేమ్‌కుమార్, విద్యార్థి విభాగం మంచిర్యాల జిల్లా అధ్యక్షులు తోకల సురేష్ యాదవ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో హనుమాన్ జయంతి

ఆసిఫాబాద్ రూరల్ , ప్రభాతవార్త :



హనుమాన్ జయంతి వేడుకలకు జిల్లా కేంద్రంలో భక్తులు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని కేస్లాపూర్ అభయాంజనేయస్వామి ఆలయంలో ఆలయ అర్చకుడు శిరీష్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆసిఫాబాద్ ఎమ్మెల్యే ఆత్రం సక్కు ఆలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఆలయ అవరణలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి అరిగెల నాగేశ్వర్‌రావు, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్, ఆలయ కమిటి సభ్యులు గుండ వెంకన్న, డాక్టర్ రమేష్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు వరం సీఎం రిలీఫ్ ఫండ్

### ... జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు

కాగజ్‌నగర్ రూరల్ , ప్రభాతవార్త :



సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరంలా మారిందని కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు అన్నారు. ఆదివారం స్థానిక ఎమ్మెల్యే కోనేరు కోనప్ప నివాసంలో కాగజ్‌నగర్ మండలంలోని చింతగూడ గ్రామానికి చెందిన తాజోద్దీన్, రాస్పల్లి గ్రామానికి చెందిన శంకర్ లకు సీఎం రిలీఫ్ ఫండ్ పథకం కింద మంజూరైన చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా జడ్పీ వైస్ చైర్మన్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసిఆర్ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని సీఎం సహాయనిధి ద్వారా నిరుపేదలెందరో లబ్ది పొందుతన్నారని అన్నారు. ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న పథకాలను అర్హులైన ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## కార్యకర్త కుటుంబానికి అండగా ఉంటా

హాజీపూర్, ప్రభాతవార్త

ఇటీవల రోడ్డు ప్రమాదంలో హాజీపూర్ మండల కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు రాసమల్ల అశోక్ గౌడ్ చనిపోగా ఆదివారం దశదినకర్మ కార్యక్రమానికి ఏఐసీసీ సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ కొక్కిరాల ప్రేమ్‌సాగర్ రావు హాజరై అశోక్‌గౌడ్ కుటుంబ సభ్యులను పరామర్శించి, చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఆయన వెంట నాయకలు ఒడ్డెరాజమౌళి, పొట్టాల సుమలత, పొట్టాల శైశైలం గౌడ్, తనుగుల టింక్ రవి గౌడ్, తోట రవి, ఒడ్డె బాలరాజు, మిరిన, రమేష్, నాయికిని సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

కుమురంభీం ఆసిఫాబాద్ వార్త

## ఆర్థిక సహాయం అందజేత

కౌటాల ,ప్రభాతవార్త

కౌటాల మండలంలోని ముత్తంపేటలో ఇటీవల అగ్ని ప్రమాదంలో రెండు కోల్పోయిన బెండారే వాగు, బెంబారే నాందేవ్‌లకు ఆదివారం గ్రామానికి చెందిన ఉద్యోగులు సర్పంచ్ ఆదే శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఇరు కుటుంబాలకు రూ. 10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. అదే విధంగా గ్రామానికి చెందిన ఆర్‌ఎంపి ఆదె నాందేవ్ ఇరు కుటుంబాలకు తన వంతుంగా ఆర్థిక సహాయం అందజేశారు. ఆర్థిక సహాయం అందించిన వారిలో గాండ్ల శంకర్, ఆదె అశోక్, నగోసె రవి, దుర్గం సుధీర్, రవి, గ్రామస్థులు ఉన్నారు.

## ఘనంగా హనుమాన్ పెద్ద జయంతి

కౌటాల ,ప్రభాతవార్త :




హనుమాన్ పెద్ద జయంతిని ఆదివారం మండలంలో భక్తులు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని శివాలయంలో ఆలయ ప్రధాన అర్చకులు అంబేద శంకరయ్య, సంతోష్, గుల్బఓరి గ్రామంలోని అభయాంజనేయ స్వామి ఆలయంలో స్వామి వారికి దీపారాధ, అభిషేకం, హనుమాన్ జెండా ఎగరవేసి హనుమాన్ చాలిసా చదివారు. అనంతరం భక్తులకు ప్రసాదం అందించారు. ఈ కార్యక్రమంలో గుడ్లబోరి ఎంపిటిసి వసంత్‌రావు, కమిటి సభ్యులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ విజయోత్సవ సంబరాలు

మందమర్రి, ప్రభాతవార్త



కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించినందుకుగాను మంచిర్యాల జిల్లా చెన్నూరు నియోజకవర్గం నాయకులు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మాజీ జనరల్ సెక్రటరీ సోతుకు సుదర్శన్ శుభాకాంక్షలు తెలిపారు. యువ నాయకులు రాహుల్ గాంధీ భారత్ జోడో పాదయాత్ర ద్వారానే ఈ విజయం వరించిందని ప్రజలు మార్పు కోరుకుంటున్నారని ఈ విజయం ద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు గుండెల్లో గుబులు మొదలైందని కేంద్రంలో బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానల వల్ల ప్రజలు విసుగు చెందారని ప్రజలు రాబోయే ఎన్నికల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు సరైన బుద్ధి చెప్తారని రాబోయే రోజుల్లో కేంద్ర, రాష్ట్రాలలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని అన్నారు. విజయానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా సోతుకు సుదర్శన్ ధననయవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పెద్దల రాజయ్య, పట్టణ మాజీ జనరల్ సెక్రటరీ ఆలం శంకర్, సీనియర్ నాయకులు ఎండి అబ్బు, ఆవుల సాయి కృష్ణ, కత్తెల సంజీవ్, బొల్లి శెట్టి వేణు, మేసినేని ప్రణయ్, బయరినేని సుధాకర్, ఓబిసి చెన్నూర్ నియోజకవర్గం అధ్యక్షులు బలిదా ఆనంద్, నాగిరెడ్డి పవన్ భువనేని అఖిల్, బి.కిష్టయ్య, పెందోట వెంకట నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలుగుదేశం పార్టీ మినీ మహానాడు సంబరాలు

<u>మందమర్రి, ప్రభాతవార్త</u>

స్వర్గీయ నందమూరి తారకరామారావు శత జయంతి ఉత్సవాల సందర్భంగా ఆదివారం మందమర్రి శ్రీకృష్ణ గార్డెన్‌లో తెలుగుదేశం పార్టీ మినీ మహానాడును ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి పార్లమెంట్ అధ్యక్షులు బి.సంజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి పేదవాడికి న్యాయం జరగాలని ఆ రోజు స్వర్గీయ నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించారని పేదవాడికి రెండు రూపాయలకే కిలో బియ్యం, మహిళలకు ఆస్తిలో సమాన హక్కు, పరిపాలన సౌలభ్యం కోసం కొత్త మండలాలు ఏర్పాటు చేసి తాహసిల్దార్ వ్యవస్థను ప్రారంభించి ప్రజల వద్దకే పరిపాలన తీసుకొచ్చిన మొట్టమొదటి వ్యక్తి స్వర్గీయ నందమూరి తారకరామారావు అని అన్నారు. మనం పోరాడి తెచ్చుకున్న తెలంగాణకు బంగారు తెలంగాణ చేస్తానని కల్లబొల్లి మాటాలు చెప్పి ఈ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుందని, చెన్నూర్ నియోజకవర్గంలో ఇసుక మాఫియా తప్ప అభివృద్ధి ఏమీ లేదని ఉన్న బొగ్గు బావులు మూతపడుతున్నాయని, మందమర్రి మున్సిపాల్






ఎన్నికల గురించి 2014, 2018లో హామీ ఇచ్చి విస్మరించారని రాబోయే రోజుల్లో ఈ చెన్నూర్ గడ్డపై తెలుగుదేశం పార్టీ జెండాను ఎగురవేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రామగుండం నియోజకవర్గ కోఆర్డినేటర్ పెద్దపల్లి సత్యనారాయణ, మంథని నియోజకవర్గ కోఆర్డినేటర్ మందాడి శ్రీనివాస్ రెడ్డి, ఇంచార్జి అందే భాస్కరాచారి, పెద్దపల్లి మాజీ జిల్లా అధ్యక్షులు అక్కపాక తిరుపతి, బెల్లంలప్లి నియోజకవర్గ కోఆర్డినేటర్ అమనుల్లా ఖాన్, ధర్మపురి నియోజకవర్గం రాష్ట్ర కార్యదర్శి సత్యం, రాష్ట్ర మహిళా కార్యదర్శి ఎండి షరిఫా, లక్ష్మి, మందమర్రి పట్టణ అధ్యక్షులు జక్కుల సమ్మయ్య, ప్రధాన కార్యదర్శి కారం రాజు, అధికార ప్రతినిధి సురేందర్, మున్సిపల్ ఇంచార్జి ముల్కల లక్ష్మీరాజ్యం, సీనియర్ నాయకులు వాసాల సంపత్, మండల అధ్యక్షుడు మందాటి రాజిరెడ్డి, సిగ్గేమ్ రవికుమార్, వడ్డాల సత్యనారాయణ, జమాల్పూర్ సత్యనారాయణ, పల్లె శంకరన్న, బొల్లం మధు, ఎస్ఐసి శంకరన్న, మహిళా పట్టణ అధ్యక్షురాలు అనంతలక్ష్మీ, మహిళా ఇంచార్జ్ జయ, ప్రధాన కార్యదర్శి ఎండి రజియా, ఉపాధ్యక్షులు సువర్ణ, సంధ్య, సుగుణ, మమత, కవిత, పద్మ, రాజమణి తదితరులు పాల్గొన్నారు.

# ట్రస్మా ఆధ్వర్యంలో ప్రత్యేక శిక్షణా తరగతులు

<u>మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త</u>

ట్రస్మా మంచిర్యాల జిల్లాలోని బడ్జెట్ ప్రైవేట్ స్కూల్స్ రాష్ట్రంలోని కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా నడవాలనే ఉద్దేశ్యంతో ట్రస్మా మంచిర్యాల జిల్లా సంఘం ఆధ్వర్యంలో జిల్లాలోని స్కూల్ ప్రిన్సిపాల్స్‌కు అకాడమిక్ ఇంచార్జిలకు స్కూల్ లీడర్‌షిప్ ట్రైనింగ్ లెవెల్-01 శిక్షణ తరగతులు జన్నారంలోని స్లేట్ ఎక్సలేన్స్ స్కూల్‌లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లాలోని పలు పాఠశాలల యాజమాన్యాలు, ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఫండమెంటల్స్ ఆఫ్ లీడర్‌షిప్, ఎథిక్స్, పర్పస్, డిటర్మైనింగ్ గోల్స్, టైం మేనేజ్‌మెంట్ అనే అంశాలపై ట్రస్మా జిల్లా ప్రధాన కార్యదర్శి ఏనుగు శ్రీకాంత్ రెడ్డి శిక్షణ తరగతులు నిర్వహించారు. ట్రస్మా జిల్లా అధ్యక్షుడు రాపోలు విష్ణువర్ధన్ రావు మాటల్లాడుతూ జిల్లాలోని బడ్జెట్ ప్రైవేట్ పాఠశాలలను



బలోపేతం చేయడానికి ముందు ఉపాధ్యాయులకు కూడా బోధన అంశాలపై శిక్షణ తరగతులు నిర్వహించి ఉపాధ్యాలయు నైపుణ్యాలను పెంపొందించి తద్వారా విద్యార్థులలో సృజనాత్మకతను పెంపొందింప చేస్తామని అన్నారు. ప్రైవేట్ పాఠశాలల మధ్య పోటీతత్వం ఉన్న ఈ రోజుల్లో కూడా జిల్లాలోని అన్ని ప్రైవేట్ పాఠశాలలు అభివృద్ధి చెందాలనే సదుద్దేశంతో శిక్షణా తరగతులు నిర్వహించిన ఏనుగు శ్రీకాంత్ రెడిని పలువురు ట్రస్మా నాయకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా అధ్యక్షులు రాపోలు విష్ణువర్ధన్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఏనుగు శ్రీకాంత్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు దామెర్ల సిద్దయ్య, జిల్లా అసోసియేషన్ ప్రెసిడెంట్ గోపతి సత్తయ్య, జన్నారం మండల అధ్యక్షులు ఎస్.మధుసూదన్, మంచిర్యాల పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ సిహెచ్.విక్రమ్ రావు, నస్పూర్ మండల ప్రధాన కార్యదర్శి పొన్నపు తిరుపతి రెడ్డి, జిల్లాలోని వివిధ పాఠశాలల కరస్పాండెంట్‌లు పాల్గొన్నారు.

## సందడిగా పూర్వవిద్యార్థుల కలయిక

<u>ఖానాపూర్, ప్రభాతవార్త :</u>



1989-1990 పదవ తరగతి పూర్వ విద్యార్థులు అందరూ ఏకమై గురువులను ఆహ్వానించి వారి ఆశీస్సులు పొందారు. ఈ సన్నివేశం ఖానాపూర్‌లోనిఇ ఏఎంకె ఫంక్షన్‌హాల్‌లో జరిగింది. 1989-1990 పదవ తరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం ఒక్కచోట కలిసి, వారు చదువుకున్న చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చుకున్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ వారి జీవితాలకు బీజం వేసిన ఉపాధ్యాయులను కలుసుకోవడం వలన తమ నోటివెంట మాటలు రావడం లేదన్నారు. అప్పటికి, ఇప్పటికీ ఏర్పడిన మార్పుల గురించి కొందరు విద్యార్థులు చర్చించుకున్నారు. ఆనాటి మధురాతి జ్ఞాపకాలను జీవితకాలం గుర్తుండిపోయేలా బంధించారని నిర్వాహకులను అభినందనలతో ముంచెత్తారు. అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ 1989-1990 పదవ తరగతి పూర్తిచేసి పాఠశాల నుంచి వెళ్లిపోయి ఇప్పటి వరకు మమ్మల్ని గుర్తుపెట్టుకుని, సన్మానించేందుకు ముందుకు వచ్చిన ప్రతీ విద్యార్థికి నిండు నూరేళ్ల ఆశీస్సులు అందించారు. అనంతరం విద్యార్థులు ఉపాధ్యాయులను పూలమాల వేసి, శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దేవన్న, విఠల్, కల్వకుంట నారాయణరావు, పెద్ద భూమన్న, పద్మ, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## జాన్సన్ యువసేన ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం

<u>ఖానాపూర్, ప్రభాతవార్త :</u>

ఖానాపూర్ పట్టణ తహసిల్దార్ ఆఫీసు ముందర భుక్యా జాన్సన్ నాయక్ యువసేన ఆధ్వర్యంలో చలివేంద్రంను ఏర్పాటుచేయడం జరిగింది. ఈ చలివేంద్రాన్ని సమాజ సేవకులు జనార్ధన్ రిబ్బన్ కట్‌చేసి ప్రారంభించారని జాన్సన్ యువసేన సభ్యులు తెలిపారు. రోజు రోజుకి పెరుగుతున్న ఎండలను దృష్టిలో పెట్టుకుని పరిసర ప్రాంతాల నుంచి ఖానాపూర్ మండల కేంద్రానికి వచ్చే ప్రజల దాహార్తిని తీర్చేందుకు భుక్యా జాన్సన్ నాయక్ యువసేన ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని యువసేన సబ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో భుక్యా జాన్సన్ నాయక్ యువసేన నాయకఉలు మజర్‌ఖాన్, అజహార్, ఫసి, షేక్ షఫీ, కరిపె శేఖర్, ఖానాపూర్ మండల నాయకులు బలగం రమేష్, నరేంధర్, రాకేష్, నగేష్, బొమ్మెన ప్రవీణ్, సునీల్, కొమ్ము జై అశోక్, గొడల్ పంపు ఉప సర్పంచ్ గాజుల అజయ్‌కుమార్, పస్తం రాజు, కడెం మండల దిల్దార్‌నగర్ గ్రామ సర్పంచ్ స్టిఫెన్ కోల శ్రీనివాస్, రాపర్తి లక్ష్మణ్, కాసుల రాజేశ్వర్, పఠాల సంతోష్, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు ఉన్నారు.




# నిర్మల్ వార్త

## మతిస్థిమితం కోల్పోయి పురుగుల మందు తాగి వ్యక్తి మృతి

<u>లోకేశ్వరం, ప్రభాతవార్త :</u>



లోకేశ్వరం మండలం కనకాపూర్ గ్రామానికి చెందిన దూదిగాం సాయిలు అనే వ్యక్తి గత కొంత కాలంగా మతిస్థిమితం కోల్పోయి తిరిగేవాడని, శనివారం రోజు ఉదయం పురుగుల మందు తాగి అపస్మారక స్థితిలోకి వెళ్లగా కుటుంబ సభ్యులు గమనించి భైంసా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడి వైద్యులు అప్పటికే మృతిచెందాడని నిర్ధారించారు. మృతుని మానసిక స్థితి సరిగా లేక పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడని, మృతుడి భార్య సుజాత ఫిర్యాదు మేరకు లోకేశ్వరం ఎస్సై సాయికుమార్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## వైభవంగా భీమన్న ఆలయ విగ్రహ ప్రతిష్టాపన వేడుకలు

<u>నిర్మల్ ప్రతినిధి, ప్రభాతవార్త :</u>



దిలావర్‌పూర్ మండలంలోని కదిలి గ్రామంలో భీమన్న విగ్రహ ప్రతిష్టాపన వేడుకలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఆదివారం ఉదయం గణపతి గౌరీ పూజ, పుణ్యాహవచనం, మండపార్చన, యాగశాల ప్రవేశం నిర్వహించారు. శిఖర ప్రతిష్టాపన, పూర్ణాహుతి, వైవిద్యం సమర్పించారు. వేద పండితులు యోగేష్ శర్మ, సంతోష్ శర్మ, ఆధ్వర్యంలో నిర్వహించిన హోమ కార్యక్రమంలో పలువురు జంట భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## క్రీడాకారునికి అమ్మానాన్న ఫౌండేషన్ చైర్మెన్ ఆర్థిక చేయూత

<u>లోకేశ్వరం, ప్రభాతవార్త :</u>



లోకేశ్వరం మండలంలోని మన్మద్ గ్రామానికి చెందిన సాయిరాజ్ ఇటీవల జరిగిన జాతీయస్థాయి క్రీడా పోటీల్లో పాల్గొని అంతర్జాతీయ కోకో క్రీడా పోటీలకు ఎంపికయ్యాడు. అయితే నేపాల్ దేశంలో జరిగే అంతర్జాతీయ క్రీడా పోటీలకు వెళ్లడానికి ఆర్థిక స్థోమత లేక నిరాశకు గురయ్యాడు. స్థానికుల ద్వారా వాట్సప్ సందేశాల ద్వారా విషయం తెలుసుకున్న మా అమ్మానాన్న ఫౌండేషన్ చైర్మెన్ ఆంజనేయులు సాయిరాజ్‌ను శాలువతో సత్కరించి 6200 రూపాయల నగదును అందజేశారు. ఇలాంటి క్రీడాకారులు దేశానికి ఎంతో అవసరమని సాయిరాజ్ అంతర్జాతీయ కోకో క్రీడా పోటీల్లో పాల్గొని దేశానికి మన రాష్ట్రానికి మంచి పేరు సంపాదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అజయ్ సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా హనుమత్ జయంతి వేడుకలు

నడిగూడెం, మే 14 ప్రభాతవార్త



మండల కేంద్రమైన నడిగూడెం, చుట్టుపక్కల గ్రామాల్లో ఆదివారం హనుమత్ జయంతి వేడుకలు ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. స్థానిక శ్రీ కోదండరామస్వామి ఆలయం, ఆంజనేయస్వామి దేవాలయాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో వేడుకల్లో పాల్గొన్నారు. హనుమాన్ చాలీసా పారాయణం చేశారు. అభిషేకాలు, ఆకుపూజ భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. స్వామి వారికి పండ్లు, స్వీట్లు నైవేద్యంగా సమర్పించారు. ఆలయ అర్చకులు వరదాచార్యులు, రాజశేఖరశర్మ ఎంతో నిష్టతో పూజా కార్యక్రమాలు చేపట్టారు. హనుమత్ జయంతి ప్రాధాన్యతను తెలియజేశారు. వేకువజామున భక్తులు ఆలయాలను సందర్శించారు. ఉపవాస దీక్షలను ఆచరించారు. అదే విధంగా వేణుగోపాలపురం, రత్నవరం, సిరిపురం గ్రామాల్లోని శ్రీ కోదండ రామస్వామి, శ్రీ దాసాంజనేయస్వామి దేవాలయాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ అర్చకులు అభిషేకాలు చేశారు. తీర్థప్రసాదాల వినియోగంతో కార్యక్రమాలు ముగిశాయి.

## పంచాయితీ కార్యదర్శులకు ఇచ్చిన హామీ అమలు చేయాలి

నడిగూడెం, మే 14 ప్రభాతవార్త



సర్వీస్ క్రమబద్ధీకరించాలని జూనియర్ పంచాయితీ కార్యదర్శులు 16 రోజుల పాటు నిరవధిక సమ్మె చేపట్టగా ప్రభుత్వం వారికి హామీ ఇచ్చి సమ్మెను విరమింపజేసిందున అమలు చేయాలని బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కొండా భీమయ్యగౌడ్ అన్నారు. ఆదివారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ గతంలో ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ నిలుపుకోకుండా సమ్మెకు దిగితే విధుల నుండి తొలగిసా్తమని బెదిరింపు చర్యలకు పాల్పడతామని బెదిరించడం సరైంది కాదన్నారు. గ్రామాల్లో వారు అందిస్తున్న సేవలు ఎనలేనిదన్నారు. ఉద్యమాలను అణచివేసే చర్యలకు ప్రభుత్వం పాల్పడుతుందన్నారు. జరగబోయే ఎన్నికల్లో అవుట్ సోర్సి ంగ్, కాంట్రాక్టు ఉద్యోగులు ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతారన్నారు. నిరుద్యోగ సమస్య పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. జూనియర్ పంచాయితీ కార్యదర్శుల సర్వీస్ క్రమబద్ధీకరిస్తూ వెంటనే జీవో జారీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జి పిల్లుట్ల శ్రీనివాస్, అధ్యక్షుడు కందుకూరి ఉపేందర్, పాతకొట్ల శ్రీనివాస్, జ్యోతి, నాగబాబు, నాగయ్య, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో మాతృ దినోత్సవం

నడిగూడెం, మే 14 ప్రభాతవార్త

మండల కేంద్రమైన నడిగూడెం, చుట్టుపక్కల గ్రామాల్లో ఆదివారం మాతృ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. సృష్టికి మూలం అమ్మ. గృహిణి గానే ఉంటూ ఎన్నో అద్భుతాలు చేసే మాతృమూర్తులు కొందరైతే ఉద్యోగ విధుల్లో భాద్యతలను నిర్వర్తించే అమ్మలు కొందరు. పిల్లలను అల్లారు ముద్దుగా పెంచుతూ వారు ఒక స్థాయికి చేరుకునేలా చేయడంలో అమ్మ పాత్ర వెలకట్టలేనిది. అమ్మ తోడుంటే సమస్యలను సులువుగా పరిష్కరించు కోవచ్చు. విద్యార్థుల బంగారు భవిష్యత్‌కు తల్లి మార్గదర్శకంగా చెప్పవచ్చు. ఈ క్రమంలో మాతృ దినోత్సవం సందర్భంగా అమ్మలకు శుభాకాంక్షలు తెలిపారు. అమ్మ ఆశీర్వాదాలు తీసుకున్నారు. తమ పిల్లలు క్రమశిక్షణతో మెలిగి భవిష్యత్‌లో మంచి విజయాలు సాధించాలని, అనుకున్న లక్ష్యాలు నెరవేరాలని అమ్మలు తమ పిల్లలను ఆశీర్వదించారు. స్వీట్లు పంపిణీ చేశారు.

# ఆత్మీయత కలబోసుకున్న కోదాడ ఆత్మీయ ప్రవాస సమితి

## గురువుల సమక్షంలో శిష్యులకు ఘన సన్మానం

కోదాడ రూరల్, మే 14 ప్రభాతవార్త



కోదాడ ఆత్మీయ ప్రవాస సమితి సమావేశం ఆదివారం హైద్రాబాద్‌లో ఘనంగా జరిగింది. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో కోదాడ ప్రాంతానికి చెంది హైద్రాబాద్‌లో స్థిరపడిన వారందరూ సమావేశమై ఆ ప్రాంతానికి చెందిన ఉన్నతాధికారులను ఘనంగా సన్మానించారు. సంగోజు నాగాచారి అధ్య క్షతన జరిగిన ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా శ్రీరామకవచం వెంకటేశ్వర్లు, మ ంత్రి ప్రగడ భరతారావు, డాక్టర్ జాస్తి సుబ్బారావులు హాజరు కాగా కోదాడ ప్రాంతానికి చెందిన వివిధ శాఖల్లో ఉన్నతాధికారులుగా పనిచేస్తున్న ఐఏఎ టిఎస్ బరా మ్రవత్ నాగ్యా, ఐపిఎస్‌లు నంద్యాల కోటిరెడ్డి, దారావత్ జానకి, కొల్లు సురేష్‌కుమార్, రిటైర్డ్ ఐఎఫ్ఎస్ కోట తిరుపతయ్య, రిటైర్డ్ ఐఎస్ డాక్టర్ ఎంవి రెడ్డి, తెలంగాణ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పల్లె నాగేశ్వరరావు, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ భట్టు రమేష్‌లను ప్రవాస సమితి సభ్యులు, ముఖ్య అతిథుల సమక్షంలో ఘనంగా సన్మానించారు. రిటైర్డ్ ఎస్‌పి బుడిగె అంజయ్య, డిఎస్‌పి అమరగాని కృష్ణయ్య, దేవరశెట్టి నారాయణ రావు, వాల్‌బాల్ శ్రీనివాస్, గుండా నర్సయ్య, ఇమ్మడి సురేష్, పమ్మి సుధాకర్‌రెడ్డి, కుక్కడపు సుధాకర్, సుంకు సతీష్, రాజశేఖర్‌రెడ్డి, ముంద్రా సాంబ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు, సన్మాన గ్రహీతలు మాట్లాడుతూ కోదాడ ప్రాంత అభివృద్ధికి కృషి చేయాలని ముఖ్యంగా విద్యాలయాల అభివృద్ధికి పాటుపడడంతో పాటు విద్యావ్యాప్తికి కృషి చేయాలని కోరారు.

# కూచిపూడిలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

కోదాడ రూరల్, మే 14 ప్రభాతవార్త

మండల పరిధిలోని కూచిపూడి గ్రామంలో స్వయంభుగా వెలసిన శ్రీ భక్త కోదండరామస్వామి, శ్రీ లక్ష్మీనర్సి ంహస్వామి, వానర మారుతి ఆంజనేయస్వామి దేవాలయంలో హనుమాన్ జయంతి వేడుకలను ఆలయ కమిటీ నిర్వాహకులు కందికొండ సాయిబాబా ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. స్వామి వారికి తెల్లవారుజాము నుండే ఆలయ అర్చకులు వరప్రసాద్‌శాస్త్రి పంచామృతాభిషేకాలు, పుష్పాలంకరణ, ఆకు పూజ, హనుమాన్ హోమం వంటి పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఇక్కడ హనుమాన్ దేవాలయం స్వయంభుగా కొలువు తీరడంతో భక్తులు కోరుకున్న కోరికలు తీరుతాయని ప్రజల్లో పూర్తి నమ్మకం. ఆంధ్ర సరిహద్దున ఉండడంతో రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు వేలాది మందిగా తరలివచ్చి స్వామి వారిని దర్శించుకుని దేవాలయ ప్రాంగణలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కాగా ఎర్రవరం పండు స్వామి కూచిపూడి గ్రామంలో హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిపి ఇక్కడ ఆలయంలో సకల దేవతలు కొలువై ఉన్నారని భక్తులు కోరిన కోరికలు



తీరుస్తారని వాక్కు చెబుతూ భక్తులను ఆశీర్వదించారు. హైకోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఉష, డిప్యూటీ కలెక్టర్ ప్రమోదిని, హైకోర్టు న్యాయవాదులు పలువురు స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం దాతల సహకారంతో ఏర్పాటు చేసిన అన్నదాన ఆలయ కమిటీ నిర్వాహకులు కందికొండ సాయిబాబా దాతలతో కలిసి ప్రారంభించారు.

## బాప్టిస్టు చర్చిలో ఘనంగా మాతృమూర్తుల దినోత్సవం

కోదాడ టౌన్, మే 14 ప్రభాతవార్త

పట్టణంలోని నయానగర్‌లోని బాప్టిస్టు చర్చిలో ఫాస్టర్ వి. యేసయ్య ఆధ్వర్యంలో మదర్స్‌డేను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫాస్టర్ యేసయ్య మాట్లాడుతూ మానవ మనుగడకు తల్లి దేవుడు అనుగ్రహించిన గొప్ప వరం అని, తల్లి తన బిడ్డలను ఎన్ని కష్టాలు వచ్చినా కడుపులో దాచుకుని బిడ్డల సంక్షేమం కోసం తనను తాను త్యాగం చేసుకుంటూ పిల్లలను పోషించి చదివించి, భయభక్తులు నేర్పించి సమాజంలో గొప్ప వ్యక్తులుగా తీర్చిదిద్దాలని తల్లి యొక్క గొప్ప ఉద్దేశ్యమై ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరు తల్లి మనస్సును అర్థం చేసుకుని తల్లిని నిర్లక్ష్యం చేయకుండా తల్లి ఆశలు, ఆశయాలకు అనుగుణంగా నడుచుకుంటూ గొప్పవారిగా ఎదగాలన్నారు. ప్రార్థన అనంతరం స్త్రీ మూర్తులను ఘనంగా సన్మానించారు.



అదే విధంగా ఇంటర్, పదవ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ క్రిస్టియన్ మైనార్టీ కోఆప్షన్ సభ్యురాలు వంటపాక జానకి ఏసయ్య, బొల్లికొండ కోటయ్య, బానోతు జగ్గునాయక్, కెవి ప్రసాద్‌బాబు, కళ్యాణ్‌బాబు, లలిత, మోజస్, మేరమ్మ, భాగ్యశ్రీ, ప్రమీల, సువార్త, బద్రీనాథ్, జావలి, హారిక, బన్నీ, అభిషేక్, ప్రణీత్, జానీ తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో హనుమాన్ జయంతి వేడుకలు

కోదాడ టౌన్, మే 14 ప్రభాతవార్త

హనుమాన్ జయంతిని పురస్కరించుకుని పట్టణంలోని హనుమాన్ ఆలయాల్లో తెల్లవారుజాము నుండే స్వామి వారికి పంచామృతాభిషేకాలు, ఆకు పూజ, విశేషాలంకరణ, నీరాజన మంత్ర పుష్పాలు, హనుమాన్ హోమం, పూర్ణాహుతి, తీరొక్క పూలతో స్వామి వారిని అలంకరించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పట్టణంలోని శ్రీరంగాపురంలో గల ఆంజనేయస్వామి దేవాలయం, అభయాంజనేయస్వామి, వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో ఉన్న హనుమాన్ దేవాలయం, గు ంటి రఘునాథ స్వామి ఆలయంలో గల అంజనేయస్వామి ఆలయం, బాలాజినగర్‌లో ఉన్న అభయాంజనేయస్వామి దేవాలయాల్లో హనుమాన్ జయంతి ఉత్స వాలను ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు కన్నుల పండుగగా నిర్వహించారు. కాగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని నినాదాలు చేశారు. ఆంజనేయస్వామి నామస్మరణతో ప్రాంగణాలు మారుమోగాయి. అనంతరం దాతల సహకారంతో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జూకూరి అంజయ్య, దేవరశెట్టి హనుమంతరావు, గుడుగుంట్ల రంగయ్య, బాలాజినగర్ ఆంజనేయస్వామి అర్చకులు అరుణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

కోదాడ రూరల్, మే 14 ప్రభాతవార్త



హనుమాన్ జయంతి సందర్భంగా మండల పరిధిలోని రెడ్లకుంట గ్రామంలోని హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. తెల్లవారుజాము నుండే స్వామి వారికి పంచా మృతాభిషేకాలు, ఆకు పూజ, విశేషాలంకరణ, నీరాజన మంత్ర పుష్పాలు, హనుమాన్ హోమం, పూర్ణాహుతి, తీరొక్క పూలతో స్వామి వారిని అలంకరించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామానికి చెందిన కొల్లి అరుణ్‌కుమార్ సౌజన్య దంపతులు హనుమాన్ జయంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర వ్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసి మందలపు కృష్ణకుమారి శేషు, ఎంపిపి కవిత రాధారెడ్డి, వైస్ ఎంపిపి మల్లెల రాణి బ్రహ్మయ్య, సర్పంచ్ సాధినేని లీలా అప్పారావు, మల్లెల పుల్లయ్య, మల్లెల జగన్, మల్లెల చిన్నపిచ్చయ్య, పులి సాయిబు, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధికి ఉరి వేస్తున్న మోదీ

మునగాల, మే 14 ప్రభాతవార్త

దేశంలో వామపక్షా పార్టీల ఒత్తిడి మేరకు యుపిఎ ప్రభుత్వంలో తీసుకువచ్చిన ఉపాధి హామీ చట్టాన్ని కేంద్రంలోని మోదీ ప్రభుత్వం రద్దు చేయాలని ప్రయత్నిస్తుందని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ముల్కలపల్లి రాములు ఆరోపించారు. ఆదివారం ఆయన కృష్ణానగర్‌లో వ్యవసాయ కూలీలను ఉద్దేశించి మాట్లాడుతూ అనేక పోరాటాల ఫలితంగా సాధించుకున్న ఉపాధి హామీ చట్టాన్ని కేంద్రంలో అధికారంలో ఉన్న మోదీ ప్రభుత్వం నిరీ ర్యం చేస్తూ బడ్జెట్‌లో కేటాయింపులు కుదిస్తుందన్నారు. ఈ చట్టంలో పేద, వ్యవసాయ కూలీలకు అనేక సౌకర్యాలు ఉంటే చట్టంలో ఉన్న అంశాలను సవరించి వ్యవసాయ కూలీలకు సౌకర్యాలు లేకుండా చట్టాన్ని ఉరి వేస్తున్నాడని ఆయన విమర్శించారు. కాకులను కొట్టి గద్దలకు పెట్టే చందంగా ఉపాధి హామీ చట్టాన్ని సవరించి కార్పొరేట్ శక్తులకు లక్షల కోట్లు దోచిపెడుతున్నాడన్నారు. మోదీ సరా క్ర్ ఉపాధి హామీ చట్టంలో తీసుకువచ్చిన సవరణల ఫలితంగా క్షేత్ర స్థాయిలో కూలీలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని వారు ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర బడ్జెట్‌లో రూ. 1.50 లక్షల కోట్ల నిధులు కేటాయించాల్సి ఉండగా కేవలం రూ. 65 వేల కోట్లను మాత్రమే కేటాయించా రన్నారు. వ్యవసాయంలో యంత్రాలు ప్రవేశించడంతో కూలీలకు పనులు లేక వలసలు పోతున్నారని సంవత్సరానికి 200 రోజులు పనిదినాలు కల్పించి రోజుకు రూ. 600 వేతనం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యకాస జిల్లా ఉపాధ్యక్షుడు సోమపంగు జానయ్య, ఆరె రామకృష్ణారెడ్డి, కిన్నెర వెంకన్న, లక్ష్మమ్మ, దాసరి శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# అనుబంధాన్ని చాటుకున్న కుమారులు

మునగాల, మే 14 ప్రభాతవార్త



తండ్రి అనుబంధాని ్న కుమారులు చాటుకున్న సంఘటన మండల కేంద్రంలో ఆదివారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే గ్రామానికి చెందిన సిరికొండ పిచ్చయ్య అనారోగ్యంతో మూడు సంవత్సరాల క్రితం మృతి చెందాడు. ఆయన లోటును తీర్చే విధంగా పెళ్లిలో ఆయన తీపి జ్ఞాపకానికి నిదర్శనంగా ఫోటో ఫ్రేమ్ ద్వారా పెళ్లిలో సందడి చేశారు. దీంతో ఫోటో ఫ్రేమ్ మధ్యలో బంధువులు, అన్నదమ్ములు, వారు ఉన్నట్లుగా ఫోటోలు దిగుతూ కుమారుల భాదను మైమరిపించడం జరిగింది. పెళ్లి సమయంలో త ండ్రి లేని భాదను స్మరించుకుంటూ ఫోటో ఫ్రేమ్ దా ్వరా ఆయన కళ్ల ముందు పెళ్లి చేసుకుంటున్నట్లు ఏర్పాటు చేసిన విధానాన్ని పలువురు బంధువులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు అభినందించారు. పెళ్లి కాక ముందే పితృవియోగం జరగడంతో వారి సమక్షంలో పెళ్లి జరగనందుకు పిల్లలు చేసిన పని పట్ల పలువురు ఆనందాన్ని వ్యక్తం చేశారు. పెళ్లి సందడిలో జరిగే పలు కార్యక్రమాల్లో ఫోటో ఫ్రేమ్‌ను జనాల మధ్యన పెట్టడంతో వారి లేని లోటును ఈ విధంగా చూసుకోవడం జరిగింది.

# రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్‌దే అధికారం : విజయ్‌కుమార్‌గౌడ్

చిట్యాల రూరల్, మే 14 ప్రభాతవార్త



కర్ణాటక శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయ దుందుభి మోగించిన సందర్భంగా చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలో ఆ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు నమ్ముల విజయ్‌కుమార్‌గౌడ్ ఆధ్వర్యంలో శనివారం రాత్రి పార్టీ నాయకులు, కార్యకర్తలు టపాసులు కాల్చి, మిఠాయిలు పంచి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్ణాటక రాష్ట్రంలో బిజెపి పాలనతో అక్కడి ప్రజలు విసిగిపోయారని, అవినీతి పాలనకు వ్యతిరేకంగా ప్రజలు గొప్ప తీర్పు ఇచ్చారని పేర్కొన్నారు. కాంగ్రెస్‌తోనే పేదలు, మధ్య తరగతి, అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని తెలిపారు. కర్ణాటక ఫలితాలే తెలంగాణ రాష్ట్రంలోనూ పునరావృతం అవుతాయని, ప్రజలు కెసిఆర్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతారన్నారు. మరో ఆరు నెలల్లో తెలంగాణలో నిర్వహించే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి బండ కిష్టయ్య, వార్డు సభ్యులు అంబాల ప్రవీణ్, సీనియర్ నాయకులు దుబ్బ కుమారస్వామి, బండ లింగస్వామి, బుస్సు మధుసూదన్, మారగోని అంజయ్య, బండ భిక్షం, చెరుకుపల్లి బాబు, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు దొంతరబోయిన శ్రీకాంత్, బొడిగె రామకృష్ణ, జిల్లా వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం

చిట్యాల రూరల్, మే 14 ప్రభాతవార్త



కర్ణాటక శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించిన నేపథ్యంలో మండలంలోని పెద్దకాపర్తి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు నీలకంఠం లింగస్వామి ఆధ్వర్యంలో శనివారం రాత్రి పార్టీ నాయకులు, కార్యకర్తలు బాణాసంచా కాల్చి, మిఠాయిలు పంచిపెట్టి విజయోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డిసిసి ఉపాధ్యక్షుడు కందిమళ్ల శిశుపాల్‌రెడ్డి పాల్గొని మాట్లాడుతూ ప్రజలు దేశంలో బిజెపి పాలన, రాష్ట్రంలో బిఆర్ఎస్ పాలనతో విసిగిపోయారన్నారు. దేశ ప్రజలు మార్పు కోరుకుంటున్నారని కర్ణాటక ఎన్నికల ఫలితాల్లో ఈ విషయం రుజువైందన్నారు. రానున్న ఎని ్నకల్లో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని వారు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రామశాఖ అధ్యక్షులు గంట్ల రవీందర్‌రెడ్డి, ఏర్పుల నరసింహ, పొట్లపల్లి రవీందర్‌గౌడ్, ఒర్సు శ్రీను, నూతి తిరుమలేష్, గుత్తా లవకుమార్, ఆనగంటి అంజి, సాగర్ల నాగరాజు, ఏర్పుల రవి, దుబ్బల లింగయ్య, బడే లింగయ్య, బుంగపట్ల తిమ్మయ్య, గుంటోజు యాదయ్య, ఏర్పుల ఈదయ్య, మహేష్, గణేష్, రాకేష్, హరీష్, వెంకటేష్, స్వామి, రవి, శ్రీశైలం, సతీష్, శంకర్, యాదగిరి, వెంకన్న, యాదయ్య, వెంకన్న, మత్స్యగిరి తదితరులు పాల్గొన్నారు.

# స్నేహితురాలికి ఆర్థిక చేయూత

చిట్యాల, మే 14 ప్రభాతవార్త



తమతో పాటు చదువుకున్న పల్లెమోని నిర్మల ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న విషయం తెలుసుకున్న చిన్ననాటి మిత్రులు ఆర్థిక సహాయం అందజేశారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1998-99 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న నిర ్మల స్నేహితులు రూ. 36,500 సమకూర్చి ఆదివారం నిర ్మలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాస నరేష్, జెర్రిపోతుల సత్యనారాయణ, బడుగు శివకుమార్, జిట్ట చంద్రకాంత్, చిర్రబోయిన నరసింహ, ఎండి అబ్దుల్, పోలాస కన్నయ్య, చారి, కాసం నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# సేవా కార్యక్రమాలలో ఆర్యవైశ్యులు అందరికీ ఆదర్శం

నార్కట్‌పల్లి , మే 14 ప్రభాతవార్త



సమాజానికి వివిధ రూపాలలో అవసరమైన అన్ని సేవా కార్యక్రమాలలో ముందుండే ఆర్యవైశ్యులు అందరికీ ఆదర్శం అని చిరుమర్తి చేయూత ఫౌండేషన్ చైర్మన్ చిరుమర్తి మనోజ్ కుమార్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని శ్రీశ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో హనుమాన్ జయంతి సందర్భంగా పట్టణానికి చెందిన రేపాల శావ శంకర్ చైతన్య, రేపాల యాదగిరి స్రవంతి దంపతులు వారి తల్లిదండ్రులు రేపాల భాస్కర్ దంపతుల జ్ఞాపకార్థం ఆలయం ముఖద్వారంపై రూ.లక్ష వ్యయంతో ఏర్పాటు చేపిన మర్యాద పురుషోత్తముడు హనుమంతుని ఆరాధ్యుడు శ్రీ లక్ష్మణ సమేత శ్రీసీతారామచంద్ర స్వామి విగ్రహాలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఆలయాల అభివృద్ధికి అదే విధంగా సమాజానికి అవసరమైన వివిధ సేవా కార్యక్రమాలలో కూడా యువత ముందుండి అందరికీ సహాయపడాలని ఆయన కోరారు. హనుమాన్ జయంతి సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు గుండెపూడి జానకిరామశర్మల, సహాయ అర్చకులు ఉత్తరపల్లి నర్సింహ్మా చారి, మణికంఠలు ఆయనకు వేదాశీర్వచనాలు అందజేశారు. కార్యక్రమంలో పసునూరి శ్రీనివాస్, పసునూరి దయాకర్, దోసపాటి విష్ణు మూర్తి, బండారు శ్రీనివాస్, బండారు రాంబాబు, శ్రీనివాసాచారి, అద్దంకి కృష్ణమాచారి, సంపత్, శ్రీనివాస్, సంతోష్ తదితర భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి: టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి

పెన్‌పహాడ్, మే 14, ప్రభాతవార్త:



మండల పరిధిలోని అనంతారం గ్రామంలో పీఎసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తడిసిన రైతుల ధాన్యాన్ని కొనుగోలు చేయ్యాలని కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక రైతన్నలు నిర్వహిస్తున్న ధర్నాలో పాల్గొని మాట్లాడుతూ ఆరుగాల కష్టపడి పండించిన పంటను కొనుగోలు కేంద్రాలకు తరలిస్తే నెల రోజుల పాటు కాంటాలు వెయ్యకపోవడంతో వారి ధాన్యం అకాల వర్షానికి తడిసి రైతులు ఇబ్బందులు పాడుతున్నారని వెంకటనే తడిసిన ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బచ్చుపల్లి నాగేశ్వరరావు, ఎంపీటీసీ గద్దల నాగరాజు, బెల్లంకొండ శ్రీరాములు, మండలి పిచ్చయ్య, సురభి, వెంకటేశ్వర్లు, మామిడి శ్రీనివాస్, మైసయ్య, అంజయ్య, మేకల రవి, శ్రీదర్‌రెడ్డి, సాయి రంగారెడ్డి, సైదిరెడ్డి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# లింగాల గ్రామ ముఖ్యాద్వారానికి మంత్రి శంకుస్థాపన

పెన్‌పహాడ్, మే 14, ప్రభాతవార్త:



లింగాల గ్రామానికి వెళ్లే ఎక్స్ రోడ్ సమీపంలో రహదారి వద్ద కీర్తిశేషులు దాచేపల్లి పెద్ద వెంకయ్య లింగమ్మ దంపతుల జ్ఞాపకార్థం కుమారుడు ఆలయ కమిటీ అధ్యక్షులు దాచేపల్లి సుధాకర్ స్వరూప రాణి దంపతులు స్వంత నిధులతో చేపట్టిన లింగాల గ్రామ ముఖాద్వారానికి ఆదివారం రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మదర్స్ డే రోజున తల్లిదండ్రుల జ్ఞాపకార్థం వారి కుమారుడు దాచేపల్లి సుధాకర్ ఇలాంటి మంచి కార్యక్రమం చేపట్టడం అబినందనీయమని అన్నారు. అంతకుముందు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు నర్సింగుల వెంకన్న కుమారుడు హరీష్ నిఖిత వివాహానికి హాజరై నవ దంపతులను ఆశీర్వదించారు.

# అభివృద్ధికి నోచుకోని లచ్చంపూర్ గ్రామం

ఆదిలాబాద్,ప్రభాతవార్త:

**మొదటిపేజి తరువాయి :** దశాబ్దాలు గడుస్తున్నాపాలకులు,ప్రభుత్వాలు మారిన మా గ్రామం మాత్రం ఎటువంటి అభివృద్ధికి నోచుకోలేదని లచ్చంపూర్ గ్రామస్తులు ఆవేదన



వ్యక్తం చేస్తున్నారు.తలమడుగు మండలానికి చెందిన లచ్చంపూర్ గ్రామం వెలసిన నుంచి ఇప్పటి వరకు రోడ్డు సౌకర్యం లేక గ్రామస్తులు అవస్థలు పడుతూనే ఉన్నారు. దశాబ్దాలు గడుస్తున్నా గ్రామానికి వెళ్లాల్సిన రోడ్డు పరిస్థితి మాత్రం మారడం లేదు. అధికారులకు, పాలకులకు సంవత్సరాలు తరబడి మొరపెట్టుకుంటున్న ఒక్కరూ కూడా తమ గ్రామం వైపు కన్నెత్తి చూడడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తలమడుగు మండలంలో చాలా గ్రామాలకు రోడ్డు సౌకర్యాలు లేకపోవడంతో ఇటీవల రోడ్ల నిర్మాణాలకు నిధులు మంజూరయ్యాయి. కానీ లచ్చంపూర్ గ్రామానికి గ్రావెల్ రోడ్డే దిక్కయ్యింది. ఎప్పటికైనా రోడ్డు వేస్తారు అని ఆశతోనే ఇన్ని రోజులు వేచి చూస్తున్నామని గ్రామ స్తులు వాపోతున్నారు. అధికారులు, ప్రజాప్రతి నిధులు మా సహనాన్ని పరీక్షిస్తు న్నారని, గ్రామస్తులందరూ కలిసికట్టుగా ఉండి రానున్న ఎన్నికలలోపు మా గ్రామానికి రోడ్డు వేయకపోతే ఎన్నికలను బహిష్కరిస్తామని గ్రామస్తులు హెచ్చరిస్తున్నారు. ఈగ్రామంలో 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు చదువుకునే విద్యార్థులు దాదాపు40 మంది ఉన్నారు. వీరం దరూ ఆ గ్రామం పక్కనున్న వాగాపూర్ గ్రామానికి



చదువుకోవడానికి వెళ్తారు. గ్రామం నుంచి వెళ్లడానికి రహదారి లేకపోవడంతో వర్షాకాలం వచ్చిదంటే మోకాళ్ల లోతు బురద నీటిలో నిత్యం ప్రయాణం చేయడమే. ఆదారిలో ఏవైనా వాహనాలు వచ్చిన విద్యార్థులకు నిలవడానికి చోటు కూడా ఉండదు. వాగాపూర్ దగ్గర పెంటలు రహదారి పక్కన వేయడంతో వర్షం పడిందా ఆ దారి మొత్తం పెంటమయంగా మారి చెడు వాసన కొడుతుంది. ఆబురదలో నడుస్తూ వెళ్లేటప్పుడు విద్యార్థులు వాహనాలపై వెళ్లే జనాలు కూడా జారిపడ్డ రోజులు కూడా ఉన్నాయి. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు మా గ్రామం గురించి ప్రత్యేక శ్రద్ధ చూపి తక్షణమే గ్రామ అభివృద్ధి పనులు మొదలు పెట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

### రోడ్డు సౌకర్యం లేక తీవ్ర అవస్థలు -పట్టించుకోవాలని కోరుతున్న గ్రామస్తులు

**రోడ్డు వేయకుంటే ఓట్లు వేయం..**

**-పోల్సాని పోచన్న, గ్రామస్తుడు**



మేము పుట్టి 70 నుంచి 80 సంవత్సరాల అవుతున్న ఈ మొరం రోడ్డు తప్ప డాంబర్ రోడ్డు వేయడం లేదు. మొరం రోడ్డు పోయిన నాలుగు నెలల కిందనే వేశారు. మొన్న పడ్డ వర్షాలకు మళ్లీ ఆ రోడ్డు మొత్తం ఎప్పటిలాగే మనుషులకు వెళ్లడానికి వీలుకాకుండా అవుతుంది. ఎన్నికల్లో హామీలు ఇస్తారు. రోడ్లు వేయరు మాకు రోడ్డు వేయకుంటే రాబోయే ఎన్నికల్లో మేము ఓట్లు వేయం.

# విద్యార్థులు లక్ష్యం వైపు ప్రయాణించాలి

**... జిల్లా విద్యాశాఖ అధికారి పార్శి అశోక్**

కాగజ్‌నగర్, ప్రభాతవార్త :

కాగజ్‌నగర్‌లోని డీఆర్‌సి కేంద్రంలో పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులకు పాఠశాల విద్యాశాఖ కుమ్రం భీం ఆసిఫాబాద్ ఆధ్వర్యంలో పాలిసెట్ ,టీఎస్ ఆర్‌జేసి, ఇతర ప్రవేశ పరీక్షల కోచింగ్ తరగతులు ఆదివారం ముగిశాయి. అనంతరం ముగింపు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి పార్శి అశోక్ కోచింగ్ నిర్వహణపై



విద్యార్థుల అభిప్రాయాలను అడిగి తెలుసుకన్నారు. నెల రోజుల పాటు క్రమం తప్పకుండా క్రమశిక్షణతో కోచింగ్ తరగతులకు హాజరైన విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ కరోనా సమయంలో పాఠశాల నిర్వహణ లేని కారణంగా విషయ పరిజ్ఞానం లోపించిందని కానీ ఈ పాలిసెట్, టీఎస్ఆర్‌జేసి,



ఇతర ప్రవేశ పరీక్షల బోధన వలన ఆ లోటు తీరిందని నెల రోజుల పాటు నిర్వ హించిన ఈ కోచింగ్‌లో ఆ విషయ పరిజ్ఞానాన్ని ఉపాధ్యా యులు అందిం చారని పేర్కొ న్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ మాట్లాడుతూ విషయ ఉపాధ్యా యులు ఈ విధంగా ముందుకు వచ్చి విద్యార్థులకు విషయ పరిజ్ఞానాన్ని అందించడం అభినంద నీయమని పేర్కొన్నారు. విద్యార్థులకు ఉపాధ్యా యులు బోధించిన విషయాన్ని సరిగ్గా అవగాహన చేసుకుని తమ లక్ష్యం వైపు ప్రయాణించాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆర్జీరావు ట్రస్ట్ వారు నిర్వహించిన పరీక్షలో అత్యున్నత ప్రతిభ కనబర్చి ఎంపికైన ఐదుగురు విద్యార్థులు అధిత్యరామ్, చౌదరి శంకర్, శివసాయి, బాపు, సాయితేజలకు ఫ్రీ ఐఐటి కోచింగ్‌ఏర్పాటు చేస్తున్నట్లు ట్రస్ట్ ప్రతినిధులు తెలిపారు. వీరిని జిల్లా విద్యాశాఖ అధికారి అభినందించారు. అదే విధంగా సంజీవిని ఐఐటి అకాడమి వారు నిర్వహించిన టాలెంట్ టెస్ట్‌లో ప్రతిభ కనబర్చిన ముగ్గురు విద్యార్థులు సంజ, చౌదరి శంకర్, ఆధిత్య రామ్ ముగ్గురిని జిల్లా విద్యాశాఖ అధికారి అభినందించారు. జిల్లా సైన్స్ అధికారి కటుకం మధూకర్, ప్రధానోపాధ్యాయులు చిలుకూరి సత్య నారాయణ, మామిడాల శ్రీశైలం, ఉపాధ్యా యులు తిరుపతయ్య, దుర్గం మోహన్, మహ మ్మద్ షబ్బీర్, శాంతి కుమార్, కిషన్‌రావు, తిరుపతి, రాజ్‌కమలాకర్‌రెడ్డి, వేణులు పాల్గొన్నారు.

## పాలిటెక్నిక్ పరీక్షకు నిమిషం

# ఆలస్యమైనా నో ఎంట్రీ

ఆసిఫాబాద్ రూరల్ , ప్రభాతవార్త :

**మొదటిపేజి తరువాయి :**ఈనెల 17వ తేదీన జరగనున్న పాలిసెట్ కామన్ ఎంట్రాన్స్ టెస్ట్ పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు నిమిషం ఆలస్యంగా వచ్చినా అనుమతించబోమని డిస్ట్రిక్ కో ఆర్డినేటర్ ఎం. గోపాల్ ఆదివారం స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర టెక్నికల్ ఎడ్యుకేషన్ బోర్డు ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఈ పరీక్షకు అన్ని ఏర్పాటు పూర్తి చేసినట్లు తెలిపారు. ఈనెల 17న బుధవారం ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1.30 గంటల వరకు పరీక్ష నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థులు ఉదయం 9 గంటల వరకే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. ఉదయం 10 గంల నుండి పరీక్ష హాల్‌లో అనుమతిస్తామని తెలిపారు. ఈ పరీక్షకు నిర్ణీత సమయం కంటే ఒక నిమిషం ఆలస్యంగా వచ్చినా ఎంట్రీ ఉండదని స్పష్టం చేశారు. జిల్లాలో నాలుగు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వం జూనియర్ కళాశాల, సాంఘీక సంక్షేమ గురుకుల బాలుర కళాశాల, పీటిజి బాలుర కళాశాల, మాతృశ్రీ డిగ్రీ కళాశాలలో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అదే విధంగా పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు హాల్ టికెట్, ఆధార్‌కార్డు, హెచ్.బి పెన్సిల్, బ్లూ ఆర్ బ్లాక్ పాయింట్ పెన్ మినహా ఎలాంటి ఇతర వస్తువులు తీసుకొని రారాదని స్పస్టం చేశారు. ముఖ్యంగా ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్‌ను ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమించబోమని, అలాంటివి తీసుకువచ్చిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. పాలిటెక్నిక్ పరీక్ష రాయబోయే విద్యార్థులంతా దృష్టిలో ఉంచుకొని సకాలంలో పరీక్షకు హాజరు కావాలని డిస్ట్రిక్ కో ఆర్డినేటర్ పేర్కొన్నారు.

# హక్కుల సాధన కోసం అలుపెరగని పోరాటం చేసిన యోధుడు కుమ్రం భీం

**... ఎమ్మెల్యే కోనేరు కోనప్ప**

కౌటాల ,ప్రభాతవార్త :



ఆదివాసీల హక్కుల సాధన కోసం అలుపెరగని పోరాటం చేసిన యోధుడు కుమ్రం భీం అని సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప అన్నారు. ఆదివారం కౌటాల మండలంలోని తుమ్మిడిహట్టిలో ఆదివాసీల ఆరాధ్య దైవం కుమ్రం భీం విహ్రావిష్కణలో ఆయన పాల్గొని విగ్రవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆదివాసి గిరిజనులు సాంప్రదాయ పద్దతిలో భాజా భజంత్రీలతో ఘనస్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ హక్కుల సాధన కోసం ఉద్యమం చేసిన వీరుడు కుమ్రం భీం అని అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న ఆదివాసిలను అభివృద్ధి చేసేందుకు ఆయన చేసిన పోరాటం వెలకట్టలేనిదన్నారు. ఆదివాసిల న్యాయ పరమైన హక్కుల కోసం గిరిజనులను ఏకతాటిపై తెచ్చి వారి అభివీద్ధికి ఎనలేని పోరాటం చేసిన వీరు భీం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బసర్కర్ విశ్వనాథ్, డిసిఎంఎస్ వైస్ చైర్మన్ కుమ్రం మాంతయ్య, సర్పంచ్ పోరెత్ చరణ్‌దాస్, మొగడ్‌దగడ్ ఎంపిటిసి బొమ్మకంటి మనీష్, మాజీ సర్పంచ్ పత్రు, ఎస్ఆర్‌పి పోచాని, డిప్యూటి తహసీల్దార్ పోచయ్య, మధుకర్, గిరిజన నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## జాతి అమరుల త్యాగాలే ముదిరాజ్ నేతల

# ఐక్యతకు నాంది

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :

ముదిరాజుల అమరుల త్యాగాలే ముదిరాజ్ నేతల ఐక్యతకు నాందిగా అవుతుందని ముదిరాజ్ జాతి నేతలు, శాసన మండలి డిప్యూటీ చైర్మెన్ బండి ప్రకాష్ ముదిరాజ్, ఎమ్మెల్యే ఈటెల రాజేంధర్ ముదిరాజ్, కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌లు అన్నారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో ఆదివారం రోజు జరిగిన పేదలపెన్నిది, నిజాం నవాబును నిలదీసిన అమరుడైన వీరుడు పండుగ సాయన్న ముదిరాజ్ విగ్రహావిష్కరణ కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. రేల్వే స్టేషన్, కన్యక పరమేశ్వరి ఆలయం నుంచి ఎంపిడివో కార్యాలయం వరకు భారీ ర్యాలీతో శోభయాత్ర నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ప్రాంతాల నడుంచి వచ్చిన ముదిరాజ్



బంధువులతో షాద్ నగర్ సందడిగా కనిపించింది. అనంతరం బండప్రకాష్ ముదిరాజ్ మాట్లాడుతూ పండుగ సాయన్న విగ్రహాన్ని ఆవిష్కరించడం చాలా గొప్ప విషయమన్నారు. విగ్రహావిష్కరణకు కృషిచేసిన వారికి కృతజ్ఞతలు తెలపుతున్నామన్నారు. ముదిరాజుల చరిత్ర మరుగున పడిందని, మొగులయ్య, రాబిన్ సన్ హుడే పేరుగాంచిన పండుగ సాయన్న, మీరా సాహెబ్ కేవల కిషన్ ముదిరాజ్ వ్యక్తికి గుడికట్టి నేటికి జాతర నిర్వహిస్తున్న చరిత్ర మనదన్నారు. భిన్న రకాలుగా వివిధ వృత్తుల్లో వివిధ రకాలుగా మనం జాతి బతుకుతున్నారన్నారు. అలాగే హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేంధర్ ముదిరాజ్ మాట్లాడుతూ జాతి ప్రయోజనం, ఐక్యత కోసం అందరూ కలిసివస్తామన్నారు. కొరివి కృష్ణస్వామి ముదిరాజ్, పండుగ సాయన్న శ్వాస, నిరంకుశత్వం కోసం పోరాడిన బహుజన నేత అన్నారు. చరిత్ర మనే రాసుకోవాలని, లౌక్యం ఆలోచన ఉండాలని, గొర్రెలు, మేకల వలే కాకుండా మనం ఏట్ల పార్టీలను వాడుకోవాలో ఆలోచించాలన్నారు. కోట్లాడితేనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో అందేబాబన్న ముదిరాజ్, చొప్పరి శంకర్ ముదిరాజ్, పిట్ల కృష్ణస్వామి, గండపల్లి శ్రీనివాస్, పుష్పలత, లాలపేట లల్లు, బైరీ శంకర్, యాసాద నర్సింగ్, మహేష్, బల్ల సత్తయ్య, గణేష్, విఠల్, ఆంజనేయులు, యాదగిరి, ఎంపిపిలు, జడ్పిటిసిలు, సర్పంచ్‌లు, వివిధ జిల్లాల ముదిరాజ్‌లు పాల్గొన్నారు.